PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం WEDNESDAY 24.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :24 || ధర : 4.00 | తదియ

బుధవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT : WARANGAL , HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ,ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## మేడారం జాతరకు కేంద్రం

# నిధులెందుకు ఇవ్వట్లేదు : సీఎం రేవంత్





**ములుగు, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక**

ఆదివాసీల కుంభమేళా మేడారం మహాజాతర )కు కేంద్రప్రభుత్వం ఎందుకు నిధులు ఇవ్వడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించాలని కోరారు. అయోధ్య, కుంభమేళాకే కాదని... మేడారానికి కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని%ొ% ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో మేడారం జాతరకు కేంద్రప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఇవాళ(మంగళవారం) మేడారంలో సమ్మక్క – సారక్క అమ్మవార్లను సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవార్లకు సీఎం మొక్కులు చెల్లించారు. అనంతరం మేడారంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

మాకు దక్కిన గొప్ప అదృష్టం

భారీ వర్షాలు పడుతుండటంతో మేడారానికి తాను రావడానికి వాతావరణం సహకరించదని అధికారులు చెప్పినా తాను పట్టించుకోలేదని... అంతా సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లు చూసుకుంటారని ఏర్పాట్లు చేయమని ఆదేశించానని పేర్కొన్నారు. మేడారం గద్దెల పునర్నిర్మాణం తమకు జన్మలో దక్కిన గొప్ప అదృష్టమని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ గద్దెల అభివృద్ధికి ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చుచేస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీల సంప్రదాయాలను పరిరక్షిస్తామని ఉద్ఘాటించారు. ఆదివాసీల వారసులు, రీసెర్చ్ చేస్తున్న స్కాలర్స్‌ను మేడారం ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు చేశామని తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

రాతికట్టడాలతో నిర్మాణం..

రాళ్లతో నిర్మించినా రామప్పలా వందల ఏళ్లు పటిష్టంగా ఉండేలా మేడారం గద్దెలను రాతికట్టడాలతో నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మహాజాతర వరకు రేయంబవళ్లు కష్టపడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జంపన్నవాగు, రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే వందరోజుల్లో భక్తితో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మేడారం పునర్నిర్మాణం బాధ్యతతో పాటు భావోద్వేగంతో కూడుకున్నదని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.

తమ ఇంటి ఆడబిడ్డ సీతక్క ప్రాంతమైన మేడారం నుంచి తాను పాదయాత్ర ప్రారంభించానని గుర్తుచేశారు. ఫిబ్రవరి 6, 2023న సమ్మక్క – సారక్క అమ్మవార్ల దగ్గర నుంచి పాదయాత్ర చేసి విజయం సాధించామని ఉద్ఘాటించారు. ఆదివాసీలు అంటే ఈ దేశ మూలవాసులని చెప్పుకొచ్చారు. అందుకే వారి అభివృద్ధిపై దృష్టి పెట్టామని వెల్లడించారు. అభివృద్ధి పథకాల్లో ఆదివాసీలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఏ సంక్షేమ కార్యక్రమం తీసుకున్నా ఆదివాసీ, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు వేస్తున్నాం. సమ్మక్క – సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణంతో సీతక్కకు, నాకు ఈ జన్మ ధన్యమైనట్లే' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎన్ని కోట్లయినా మంజూరు చేస్తాం ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా మా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసీలను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం. రాతి కట్టడాలు ఎప్పటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయి. అందుకే సమ్మక్క- సారలమ్మ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి భక్తులకు అసౌకర్యం కలుగకుండా పనులు పూర్తి చేస్తాం. పగలు, రాత్రి నిర్విరామంగా పనులు చేస్తేనే ఇది సాధ్యమవుతుందిస్థానికుల భాగస్వామ్యంసహకారం ఉంటేనే ఇది జరుగుతుంది. సమ్మక్క – సారక్క మాలధారణ చేసినట్లుగా భక్తితో గద్దెల పనులను నిర్వహించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## ఆ23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబల్‌గా పరిగణించొద్దు



**ఢిల్లీ , మేకార్తి దినపత్రిక**

సుప్రీంకోర్టులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాల ట్రైబల్ కేసుపై విచారణ జరిగింది. ఈ కేసుపై జస్టిస్ జేకే మహేశ్వరి జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. ములుగు మండలంలోని 23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబల్ గ్రామాలుగా పరిగణించొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంగపేటలోని 23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబ్ గ్రామాలుగా పరిగణించవద్దంటూ సుప్రీం కోర్టులో ఎస్ఎల్పీ పిటిషన్ దాఖలు చేశారు.

ఆ గ్రామాలను ట్రైబల్ గ్రామాలుగా గతంలో తెలంగాణ హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో పరమాత్మ, పూజారి సమ్మయ్యలు సవాల్ చేశారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన షెడ్యూల్ ట్రైబ్ ఆర్డర్‌లో మంగపేట మండలంలోని 23 గ్రామాలు లేవని 2013లో హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. అయితే, నిజాం ఆర్డర్ ఆధారంగా ట్రైబల్ గ్రామాలుగా పరిగణించాలని ఆర్డర్ ఇచ్చింది హైకోర్టు. దాంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు నాన్ ట్రైబల్స్. 1950లో ప్రెసిడెంట్ ఇచ్చిన ఆర్డర్‌లో మంగపేటలోని 23 గ్రామాలు లేవని వాదనలు వినిపించారు సీనియర్ అడ్వకేట్ విష్ణువర్ధన్ రెడ్డి.

# గద్దెల ప్రాంగణానికి కొత్త శోభ

## మేడారం అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ



**హైదరాబాద్, సెప్టెంబరు: మేకార్తి దినపత్రిక**

మేడారం సమ్మక్క – సారలమ్మ అమ్మవార్ల గద్దెల ప్రాంగణ నిర్మాణాన్ని రూ.236 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివాసీ గిరిజన జాతర మేడారం సమ్మక్క – సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణకు సంబంధించిన ప్రణాళిక నమూనాను ముఖ్యమంత్రి మంగళవారం) విడుదల చేశారు. వంద రోజుల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, మహాజాతరలోపు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఇందుకోసం రూ.236 కోట్లు ఖర్చుతో.. ఒకేసారి 10,000 మంది భక్తులు దర్శించుకునేలా నిర్మాణం చేపట్టనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీబ్‌వఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉన్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికను మేడారంలో ప్రజల సమక్షంలో విడుదల చేశారు ముఖ్యమంత్రి. 2026 జనవరి 28వ తేదీన సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి – కార్యాచరణ ప్రణాళికపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాలు, గిరిజన ప్రాంత ప్రజాప్రతినిధులతో మేడారంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు ముఖ్యమంత్రి. అనంతరం జరిగిన సభలో సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణ ప్రణాళిక నమూనాను ఆవిష్కరించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారు.

# రాబోయే రోజుల్లో మేడారం అభివృద్ధి





**ములుగు, సెప్టెంబర్: , మేకార్తి దినపత్రిక**

మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి సీతక్క దగ్గరుండి మరీ ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి వనదేవతలను మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్–ఆంధ్రజ్యోతితో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు విమర్శలకే పరిమితం, వారి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. మేడారం మూలాలను కాపాడుకుంటామని తెలిపారు. ఆదివాసీల మనోభావాలకు తగినట్టుగా గద్దెల మార్పులు చేస్తున్నామని చెప్పారు. పూజారులతో మరోసారి సీఎం చర్చించి డిజైన్‌లు ఫైనల్ చేస్తారని వెల్లడించారు.

బయటి వ్యక్తులు, రాజకీయ నాయకుల అభిప్రాయాలు కాకుండా ఆదివాసి పూజారుల సమ్మతితో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. సీఎం సహా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ రాబోతున్నారన్నారు. సీఎం ప్రత్యేకంగా మేడారం వరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని.. అడగకుండానే ఆయన అన్నీ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

మేడారంకు బయలుదేరిన సీఎం..

మరోవైపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి మేడారం బయలుదేరి వెళ్లారు. సీఎం వెంట మంత్రి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లనుముఖ్యమంత్రిదర్శించు కోనున్నారు. స్థానిక పూజారులు, పెద్దలతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్షించనున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొననున్నారు సీఎం. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి డిజిటల్ ప్లాన్‌ను ముఖ్య మంత్రి రేవంత్ విడుదల చేయనున్నారు.

## కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తోంది



**నిజామాబాద్ , సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :**

కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని విమర్శించారు ఎంపీ ధర్మపురి అర్వింద్.

ఇవాళ నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు.

## భూభారతి పేరుతో నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు

**ఃప్టెంబరు: మేకార్తి దినపత్రిక** ఖమ్మం:

ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా..వివిధ రకాల మోసాలు, నేరాలకు పాల్పడుతు న్నారు. వారి స్వలాభం కోసం లేనోడి పొట్టను కొడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పిస్తామని ఓ ముఠా రైతుల నుంచి డబ్బులు దండుకుంది. రైతుల ఫిర్యాదు మేరకు ముఠా గుట్టురట్టు చేసి ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. భూ భారతిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తామంటూ ఓ ముఠా రైతులను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇచ్చి పట్టాదారు పుస్తకం కోసం వెళ్లగా. నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఇచ్చేవారని పేర్కొన్నారు. బయ్యారంలో కలర్ జిరాక్స్ మిషిన్లను పాల్వంచలో ప్రింటింగ్ మిషన్లను ఏర్పాటు చేసుకుని నకిలీ పాస్ పుస్తకాలతో దందా చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు.

కొందరు రైతులకు పాస్ పుస్తకం ఇవ్వడం ఆలస్యం కావడంతో. అనుమానం వచ్చిన రైతులు కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు తనిఖీలు చేపట్టి ముఠాలోని ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లాతో పాటు ఆరు జిల్లాలలో ఈ ముఠా మోసాలు చేసినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు నకిలీ పాస్ పుస్తకాల దందాపై లోతుగా విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

PRGI NO: TGTEL/35/A2356
మేకార్తి దినపత్రిక
24- 09 -2025 బుధవారం

# అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మక తాల్ హెల్త్‌ఫెస్ట్

## 2025కు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ సాయి గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24, 2025న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగోలో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు.ఽప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు మరియు మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం.

ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ మరియు ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు.

తెలంగాణలో టెక్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి మరియు ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో కేటీఆర్ భాగస్వామ్యం అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.


# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా విష్ణుమాచారి నియామకం




**చిగురుమామిడి, సెప్టెంబర్** మేకార్తి దినపత్రిక

బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన చెల్పూరి విష్ణుమాచారిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కార్యదర్శిగా నియామకమైన విష్ణుమాచారి మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని, బీసీ సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ కు విష్ణుమాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# గడ్డపార పడడంతో పాముకు గాయం





మేకార్తి దినపత్రిక **సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 23:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో పశువైద్యాధికారి పాముకు వైద్యం చేశాడు. అసలేం జరిగిందంటే.. కాటిపాముల కులానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లోకి మన్నుగున్న అనే పాము దూరింది. ఇంటి సజ్జపై నుండి గడ్డపార పాముపై పడడంతో దాని పొట్టలోంచి గాలి బ్లాడర్, పేగులు బయటకు వచ్చాయి.తీవ్రంగా గాపడిన పాముకు సిరిసిల్లకు చెందిన పశువైద్యాధికారి అభిలాష్ చికిత్స అందించాడు. బయటకు వచ్చిన గాలి బ్లాడర్, పేగులను పాము పొట్టలోకి సర్ది చేసిఆరు అంగుళాల పొడవున కుట్లు వేశాడు అభిలాష్. అనంతరం మూడు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి దానికి చికిత్స అందించారు. ప్రస్తుతం పాము ఆరోగ్యంగా ఉన్నట్లు పశు వైద్యాధికారి తెలిపారు. గాయాల పాలైన పాముకు చికిత్స అందించిన అభిలాష్‌కు కాటిపాముల వ్యక్తి ధన్యవాదాలు చెప్పాడు.

# ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్ఐ గణేష్




**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 23 రోజున ఉదయం 6 గంటల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా తెర్లుమద్ది శివారులోని నక్క వాగు నుండి దొంగతనంగా రెండు ట్రాక్టర్లలో ఇసుక నింపుకొని రవాణా చేస్తున్న రామావత్ నవీన్ 20 తండ్రి శంకర్ నాయక్ మరియు రమావత్ ప్రవీణ్ నాయక్ తండ్రి నరసింహులు నాయక్ వీరిద్దరి గ్రామంనరసింహుల తండా అను వారినిపట్టుకొని వారి యొక్క రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి వారి ఇద్దరినీ రిమాండ్ కు తరలించామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

# విద్యార్థి అరుణ్‌ని అభినందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 23
వేలేరు ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

హనుమకొండ జిల్లా, వేలేరు మండలం, కమ్మరిపేట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి జోడుముంతల అరుణ్ (తండ్రి: జోడుముంతల నర్సయ్య) కష్టపడి చదివి నిజాంబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అరుణ్‌ను అభినందించారు. తన సొంత ప్రాంత విద్యార్థి డాక్టర్ అవ్వడానికి తొలి అడుగు వేయడం ఎంతో గర్వకారణమని, మరింతగా చదివి పెద్ద వైద్యుడిగా ఎదిగి ప్రాంత ప్రజలకు సేవలు చేయాలని ఆశీర్వదించారు. అరుణ్ సాధించిన ఈ విజయం కమ్మరిపేట గ్రామానికి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది.

# ఆయన్ను చూస్తే మాకే భయమేస్తోంది

మేకార్తి దినపత్రిక **రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్‌కు డ్రెస్సింగ్ సెన్స్ సరిగ్గా లేదని.. ఆయన్ను చూస్తే తమకే భయంగా ఉందని వ్యాఖ్యానించింది. ఇక ఆయన ప్రజలకు ఎలా సేవ చేస్తారని మండిపడింది. సందీప్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ హోం సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసింది.

మిడ్ మానేరు నిర్వాసితురాలు వనబట్ల కవితకు నష్ట పరిహారం చెల్లించాలని గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ నష్టపరిహారం చెల్లించకపోవడంతో పాటు ఆర్డీవో, ఎమ్మార్వోలకు చెప్పి కవితపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై న్యాయం కోసం కవిత తాజాగా హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై గతంలో న్యాయస్థానానికి హాజరైనప్పుడు సందీప్ కుమార్ ఝా డ్రెస్సింగ్‌పై.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టు ప్రోసిడింగ్స్ తెలియదా.. కోర్టుకు వచ్చే పద్ధతి ఇదేనా అంటూ కలెక్టర్‌పై మండిపడింది. ఇదే విషయంలో మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్‌పై చర్యలు ఆదేశించింది. అలాగే బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని గతంలో ఇచ్చిన తీర్పును యథావిధిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎస్‌ను ఆదేశించింది.



ఇప్పటికే సందీప్‌కుమార్ ఝాకు హైకోర్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తంగళ్లపల్లి మండలం చీర్లవంచకు చెందిన వేపుల ఎల్లయ్యకు భూసేకరణ పరిహారం చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిం ది. తామిచ్చిన ఉత్తర్వులను ఎందుకు అమ లు చేయలేదని నిలదీసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోగా వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వకపోవడంపై మండిపడింది. కోర్టు అంటే లెక లేదా అని నిప్పులు చెరిగింది. హైకోర్టు ఆదేశాలను అ మలు చేయని కలెక్టర్‌తోపాటు భూసేకరణ అధికారికి బెయిలబుల్ వారంట్ జారీచేసింది. అక్టోబర్ 8న జరిగే విచారణ సమయంలో కలెక్టర్‌ను తమ ముందు హాజరుపర్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీ కి ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తర్వులను ఐఏఎస్ స్థాయి అధికారి అమలు చేయలేదంటే ఏమనుకోవాలని వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే ప్రజాపాలన దినోత్సవాల సమయంలో ప్రొటోకాల్ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కలెక్టర్‌పై సీరియస్‌గా ఉన్న సంగతి తెలిసిందే.

# పండుగ పూట పస్తులుండొద్దని

## శ్రీ సీతారామ సేవా సమితి ఆపన్నహస్తం



మేకార్తి దినపత్రిక **మంచిర్యాల కోల్ సిటీ, సెప్టెంబర్**

మానవత్వం పరిమళించింది.. ఇంటి పెద్ద అచేతన స్థితి కారణంగా పుట్టెడు కష్టాలతో ఆపసోపాలు పడుతున్న ఓ నిరుపేద కుటుంబాన్ని శ్రీ సీతారామ సేవా సమితి ఆదుకుంది. పండుగ పూట ఆ కుటుంబం పస్తులుండొద్దని భావించి రెండు నెలల రేషన్, కొత్త బట్టలు అందించింది. మహిళల సేవా నిరతి పలువురికి ఆదర్శంగా నిలిచింది

# జాతీయం

## చైనాతో జాగ్రత్త

భారత్‌ను హెచ్చరించిన టిబెట్ మాజీ ప్రధాని లోబ్సాంగ్ సంగే



**న్యూఢిల్లీ: మేకార్తి దినపత్రిక**

ప్రవాసంలో ఉన్న టిబెటన్ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ లోబ్సాంగ్ సంగే సంచలన విషయం వెల్లడించారు. చైనాతో భారత్ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం భారతీయ రాజకీయనేతలను ప్రభావితం చేసేందుకు చురుకుగా ప్రయత్నిస్తుంటుందని, చివరకు ప్రభుత్వ మార్పుకు సైతం ప్రణాళిక వేస్తుందని అన్నారు. 'ఎలైట్ –ఆప్షన్ అనేది చైనా అనాదిగా అనుసరిస్తున్న వ్యూహం' అని ఒక జాతీయ మీడియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

'దేశంలోని ప్రముఖ నేతలు, మేధావులు, వాణిజ్యవేత్తలు, పాత్రికేయులను, యూట్యూబర్లను కూడా వాళ్లు కొంటారు. ఆ విధంగానే వాళ్లు టిబెట్, జింజియాగ్, మంగోలియాలో చొరబడ్డారు. ఇండియాలోనూ అదే తరహాలో ప్రయత్నాలు సాగిస్తారు' అని లోబ్సాంగ్ సంగే అప్రమత్తం చేశారు. బీజింగ్ రాజకీయ వ్యూహాలకు చిక్కవద్దని భారత్‌ను హెచ్చరించారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన చైనా ఎంబసీ నేషనల్ డే సెలబ్రేషన్లలో ఎవరెవరు పాల్గొన్నారో చెక్ చేసుకోవాలని సూచించారు. రాజకీయనేతలు, వాణిజ్యవేత్తలు, ఇతరలు ఫోటోలన్నీ పరిశీలించాలన్నారు. హాజరైన అందర్నీ వాళ్లు కొనుగోలు చేయలేకపోవచ్చని, అయితే ప్రయత్నాలు మాత్రం చేస్తూనే ఉంటారని హెచ్చరించారు.

ఇండియాకు పొరుగున ఉన్న దేశాల్లో చైనాకు తేలిగ్గా లొంగిపోయే పాలనా వ్యవస్థలు ఉండటాన్ని ఆయన ప్రస్తావించారు. నేపాల్‌లో ఒక పార్టీ చైనాకు బహిరంగంగానే అనుకూలంగా వ్యవహరించే పార్టీ, మరొకటి ఇండియాకు అనూకూలమైన పార్టీ ఉన్నాయని, శ్రీలంక, బంగ్లాదేశ్, మాల్దీవుల్లో పాలకవర్గ ప్రముఖులను చైనా ప్రభావితం చేస్తుంటుందని, పాకిస్థాన్‌లో అన్ని రాజకీయ పార్టీలు చైనాకు మద్దతునిస్తుంటాయని చెప్పారు. చైనా అనుసరించే ఎలైట్ క్యాప్చర్ వ్యూహం ఇదేనని చెప్పారు.

చైనా వ్యూహం దక్షియాసియా దాటి విస్తరించి ఉందని సంగే తెలిపారు. యూరప్‌లోని మంత్రులను తాను చూశానని, చైనాను పొగిడిన వారు ఆ తర్వాత చైనా కంపెనీల్లో లక్ష డాలర్లు, అంతకు మించిన వేతనాలతో డెరెక్టర్లు అయ్యారని, చైనా తన ప్రభావాన్ని పెంచుకునేందుకు ఇలా ప్రముఖులను కొనేస్తుంటుందని చెప్పారు.

పార్టీలకు అతీతంగా..

పార్టీలకు అతీతంగా భారతదేశంలోని రాజకీయ పార్టీలు, వాణిజ్య ప్రముఖులు, పాత్రికేయులు చైనా ఎత్తుగడల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంగే హెచ్చరించారు. తమ ఎజెండాకు తోడ్పడే ఎవరినైనా కొనేయడానికి బీజింగ్ వెనుకాడదని చెప్పారు.

## యువత నిరుద్యోగ సమస్యకు ఓటు చోరీనే కారణం



**న్యూఢిల్లీ: మేకార్తి దినపత్రిక**

భారతీయ జనతా పార్టీ 'ఓటు చోరీ పాల్పడుతోందంటూ పదేపదే విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తాజాగా దేశంలోని యువత నిరుద్యోగానికీ, ఓటు చోరీకి ముడిపెట్టి విమర్శలు చేశారు. బీజేపీ చేస్తున్న ఓటు చోరీ ఫలితంగానే దేశంలోని యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ప్రజల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని, కేవలం సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికారంలో కొనసాగుతోందని ఆరోపించారు.

'ఈ దేశంలోని యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం. దీనికి ఓటుచోరీతో నేరుగా ప్రమేయం ఉంది. ఏ ప్రభుత్వమైనా ప్రజావిశ్వాసం పొంది గెలిచినట్లయితే యువతకు ఉపాధి, అవకాశాలు కల్పించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. కానీ బీజేపీ నిజాయితీగా ఎన్నికల్లో గెలువదు. ఓట్లు చోరీ చేసి, సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికారం సాగిస్తోంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.

సంస్థలను బీజేపీ గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉద్యోగాలు తగ్గిపోయి, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కుప్పకూలిందని, యువకుల భవిష్యత్‌ను చీకట్లోకి గెంటుతున్నారని ఆరోపించారు. 'దేశ యువతకు కష్టించే స్వభావం ఉంది. కలలు కంటారు. భవిష్యత్ కోసం పోరాడతారు. కానీ మోదీ మాత్రం పీఆర్‌తో బిజీగా ఉంటారు. బిలియనీర్లకు లబ్ధి చేకూరుస్తుంటారు. యువత కలలను భగ్నం చేస్తారు' అని రాహుల్ విమర్శించారు.

పరిస్థితి మారుతోంది

దేశ యువత ఉద్యోగాల లూటీలు, ఓటు చోరీలను సహించేందుకు సిద్ధంగా లేరని, పరిస్థితి మారుతోందని రాహుల్ అన్నారు. తమ నిజమైన పోరాటం కేవలం ఉద్యోగాలకే పరిమితం కాదని, ఓటు చోరీకి సంబంధించినదని గ్రహిస్తున్నారని చెప్పారు. ఎన్నికల చోరీ కొనసాగినంత కాలం నిరుద్యోగం, అవినీతి పెరిగిపోతూనే ఉంటుందన్నారు. నిరుద్యోగం, ఓటు చోరీ నుంచి దేశాన్ని విముక్తి చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ పేర్కొన్నారు.

## ఈసీ ప్రకటన తర్వాతే సీట్ల పంపకాలు

## ఎన్డీయే వ్యూహం ఇదే



పాట్నా: **మేకార్తి దినపత్రిక**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలకు సంబంధించి అధికార ఎన్డీయే నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించనుంది. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించిన తర్వాతే సీట్ల పంపకాలపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది. ఇందువల్ల టిక్కెట్లు ఆశించే వాళ్లు పార్టీలు మారకుండా అడ్డుకట్ట వేయవచ్చని ఎన్డీయే కూటమి ఆలోచనగా ఉందని బీజేపీ వర్గాల సమాచారం.

అక్టోబర్ 15లోగా..

అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15వ తేదీలోగా ఎన్నికల కమిషన్ ప్రకటించే అవకాశాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీలో ముగియనున్నందున ఆ రోజుకల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంటుంది.

బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం, భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే ప్రస్తుతం ప్రాథమిక చర్చలు జరుపుతోంది. ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించిన అనంతరం సీట్ల పంపకాలపై తుది నిర్ణయం తీసుకోనుంది. ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తే టిక్కెట్లు దొరకని ఆశావహులు పార్టీ ఫిరాయించే అవకాశాలను ఉన్నందున అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్డీయే ఆచితూచి వ్యవహరించనుందని చెబుతున్నారు.

పట్టుదలతో ఉన్న చిరాగ్ పాశ్వాన్

సీట్ల షేరింగ్ వ్యవహారంలో ఎన్డీయే భాగస్వామి అయిన కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాశ్వాన్ సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు తమ వాటాగా రాబట్టాలనే పట్టుదలతో ఉన్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేసి ఐదింట్లోనూ గెలవడంతో ఈసారి 40 అసెంబ్లీ సీట్లు కావాలని ఆయన పట్టుబడుతున్నట్టు సమాచారం. పాశ్వాన్ మద్దతుదారులు ఆయనను సీఎం అభ్యర్థిగా ఫోకస్ చేస్తుండటం కూడా కీలకంగా మారింది. నితీష్‌ను సీఎంగా అంగీకరిస్తామని ఆయన పైకి చెబుతున్నా ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన చేసిన బహిరంగ విమర్శలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. అదీగాక, గతంలో నీతీష్-చిరాగ్, నితీష్-రామ్ విలాస్ పాశ్వాన్ మధ్య విభేదాలు అందరికీ తెలిసిందే. సీట్ల షేరింగ్ విషయంలో రాజీ లేదని కూడా చిరాగ్ చెబుతున్నారు. తన వర్గం వారిని సంతృప్తి పరచాలన్నా ఎక్కువ సీట్లు డిమాండ్ చేయాల్సిన పరిస్థితి ఆయనకు ఉంది.


చిరాగ్ పాశ్వాన్ 40 ప్లస్ సీట్లు అడుగుతుంటే, నీతీష్ కుమార్ జేడీయూ మాత్రం 20 సీట్లకే చిరాగ్‌ను కట్టడి చేయాలని భావిస్తున్నట్టు చెబుతున్నారు. బీజేపీ నేతలు మాత్రం ఎన్డీయేకు చిరాగ్ కీలకమని చెబుతున్నారు. 2020 ఎన్నికల్లో చిరాగ్ పార్టీ సొంతంగా 135 సీట్లలో పోటీ చేసింది. కేవలం ఒకే సీటులో ఆ పార్టీ గెలిచినప్పటికీ ఓట్లు చీల్చడం ద్వారా నితీష్ జేడీయూకు గట్టి దెబ్బ కొట్టింది. మళ్లీ ఇదే పరిస్థితి ఈసారి పునరావృతం కారాదని బీజేపీ భావిస్తోంది.

ఎన్డీయే నెంబర్ గేమ్

మరోవైపు, కాస్త అటూఇటూగా సీట్ షేరింగ్ ఫార్ములా రెడీ అయినట్టు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకు గాను జేడీయూ-బీజేపీ చెరో 100కు పైగా సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ రెండిట్లోనూ కూటమిలో బిగ్ బ్రదర్ తామేననే సందేశం వెళ్లేందుకు వీలుగా జేడీయూ బీజేపీ కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేసే అవకాశం ఉంది. నిజానికి 2020 ఎన్నికల్లో ఇలాంటి ఏర్పాట్లే జరిగినప్పటికీ బీజేపీ 110 స్థానాలకు 74 చోట్ల గెలిచి సత్తా చాటుకుంది. జేడీయూ 115 సీట్లలో పోటీ చేసి కేవలం 43 సీట్లు గెలిచింది. కాగా, ఈసారి బీజేపీ-జేడీయూ చెరో 100 సీట్లు పంచుకుంటే కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీలు తక్కిన 40 సీట్లు పంచుకోవాలి. మరి చిరాగ్ పాశ్వాన్‌కు దక్కేవి ఎన్ననేదే ప్రస్తుత ప్రశ్న.

## విమానం ల్యాండింగ్ గేర్

### కంపార్ట్‌మెంట్‌లో దాక్కుని భారత్ వచ్చిన అఫ్ఘాన్ బాలుడు



ఇంటర్నెట్ డెస్క్: **మేకార్తి దినపత్రిక**

విమానం ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో దాక్కుని భారత్‌కు చేరుకున్న ఓ అఫ్ఘాన్ బాలుడిని అధికారులు తిరిగి మరో విమానంలో వెనక్కు పంపించారు. ఆదివారం ఢిల్లీలో ఈ ఘటన జరిగింది.

కామ్ ఎయిర్ ప్లేన్‌లోని లాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో ఆ బాలుడు అఫ్ఘానిస్థాన్ నుంచి ఇక్కడకు వచ్చాడు. అతడిని కుందుజ్ ప్రాంతానికి చెందిన వాడిగా అధికారులు గుర్తించారు. టిక్కెట్, ఇతర అనుమతులేవీ లేకుండా అక్రమంగా భారత్‌కు వచ్చాడని అన్నారు ఉదయం 11.10 గంటల సమయంలో విమానం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండయ్యాక అధికారులు బాలుడిని గుర్తించారు. విమానానికి సమీపంలో తచ్చాడుతూ తిరుగుతున్న అతడు సిబ్బంది కంట పడ్డాడు. అతడిని చూడగానే ఒకింత ఆశ్చర్యపోయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత కామ్ ఎయిర్ సిబ్బంది కూడా విమానంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో చిన్న ఆడియో స్పీకర్ కనిపించింది.

ప్రయాణ సమయంలో తాను ఈ కంపార్ట్‌మెంట్‌లోనే దాక్కున్నట్టు బాలుడు సెక్యూరిటీకి చెప్పారు. ల్యాండింగ్ గేర్‌లో అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని అధికారులు తెలిపారు. జర్నీ సమయంలో అక్కడ గాలి పీడనం, ఉష్ణోగ్రతల్లో తీవ్ర మార్పులు ఉంటాయని, వీటిని తట్టుకుని బాలుడు ప్రాణాలతో ఉన్నాడంటే అద్భుతమేనని కామెంట్ చేశారు

అతడిని ప్రశ్నించిన అనంతరం అధికారులు మరో విమానంలో వెనక్కు పంపించేశారు. కామ్ ఎయిర్‌కు చెందిన ఆర్‌క్యూ-4402 విమానంలో అతడు తిరుగు ప్రయాణమయ్యాడు.

## విజ్ఞాన్ భవన్‌లో జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం



**ఢిల్లీ, మేకార్తి దినపత్రిక**

దేశ రాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. నటుడు మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. అలాగే, షారూఖ్ ఖాన్ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు రాణి ముఖర్జీ. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి నిలిచింది. బెస్ట్ యాక్షన్ డైరెక్షన్, స్టంట్ కొరియోగ్రఫీ - హనుమాన్, బెస్ట్ యానిమేషన్ విజువల్స్, గేమింగ్ అండ్ కామిక్ - హనుమాన్, బెస్ట్ లిరిక్స్ బలగం బెస్ట్ స్క్రీన్ ప్లే - సాయి రాజేష్ నీలం(బేబీ),బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ - రోహిత్, బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ - డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి వేణి(గాంధీ తాత చెట్టు), ఉత్తమ నటులుగా షారుఖ్‌ఖాన్(జవాన్), విక్రాంత్(12 ఫెయిల్), జాతీయ ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ, జాతీయ ఉత్తమ చిత్రం-12ఫెయిల్ నిలిచాయి. వీరందరికీ ద్రౌపది ముర్మ చేతులు మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# అంతర్జాతీయం

## ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం కొనసాగడానికి

## భారత్, చైనాలే కారణం



**న్యూయార్క్: మేకార్తి దినపత్రిక**


రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింపునకు భారత్-చైనాలు కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తూ రష్యాకు సహాయం చేస్తున్నాయని విమర్శించారు. రష్యా నుంచి చమురు కొనుగోలును తగ్గించడంలో ఐరోపా, నాటో దేశాలు సైతం విఫలమయ్యాయని ఆక్షేపణ తెలిపారు. మంగళవారంనాడు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని ) ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగించడం ద్వారా ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధానికి ప్రధాన ఫండర్స్‌గా భారత్, చైనా ఉన్నాయి. నాటో దేశాలు కూడా రష్యా ఇంధన, ఇంధన ఉత్పత్తులు తగ్గించుకోలేదని రెండు వారాల క్రితం గుర్తించాను. ఈ పరిణామాలతోనే యుద్ధానికి ముగింపు పలకే డీల్‌కు రష్యా దూరంగా ఉంటోంది. శక్తివంతమైన సుంకాలు విధింపుతో రక్తపాతాన్ని ఆపేందుకు అమెరికా గట్టిగా ప్రయత్నిస్తోంది. అతి త్వరలోనే పెంచిన సుంకాలు చాలా తీవ్రప్రభావం చూపుతాయనే నమ్మకం నాకుంది. ఇదే తరహా చర్యలు తీసుకుంటామని సమావేశానికి హాజరైన యూరోపియన్ దేశాలన్నీ మాతో చేతులు కలపాలి' అని ట్రంప్ కోరారు.

ఏడాది క్రితం అమెరికా తీవ్ర చిక్కుల్లో ఉందనీ, తన హయాంలో కేవలం ఎనిమిది నెలల్లోనే ఎంతో మార్పు వచ్చిందని, ఇది తమదేశానికి స్వర్ణయుగమని అన్నారు. ఏ దేశం కూడా తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని అన్నారు. దేశం ఆర్థికంగా పటిష్టంగా ఉందని, సరిహద్దులు పటిష్టం చేసామని, మిలటరీ, మైత్రీసంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని చెప్పారు. భారత్-పాకిస్థాన్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఏడు నెలల్లో ఏడు నెలలు యుద్ధాలు ఆపానని ప్రకటించుకున్నారు.

## ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి

### అమెరికా అధ్యక్షుడికి ఫ్రాన్స్ అధ్యక్షుడి కాల్



**ఇంటర్నెట్ డెస్క్: మేకార్తి దినపత్రిక**

అమెరికా వీధుల్లో పోలీసులు అడ్డగించడంతో చిక్కుల్లో పడ్డ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ చివరకు డొనాల్డ్ ట్రంప్ సహాయం అర్థించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సోమవారం న్యూయార్క్ నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది న్యూయార్క్ వేదికగా ఐక్యరాజ్య సమితి సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి కాన్వాయ్ ప్రయాణించే మార్గం చుట్టుపక్కల పోలీసులు ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో ఫ్రాన్స్ అధ్యక్షుడి కాన్వాయ్ కూడా రోడ్డుపై నిలిచిపోయింది. ఈ క్రమంలో కారు దిగిన మాక్రాన్ అక్కడి పోలీసులను ఏం జరుగుతోందని ప్రశ్నించాడు. 'మిస్టర్. ప్రెసిడెండ్.. సారీ ఏమనుకోవద్దు. డొనాల్డ్ ట్రంప్ కాన్వాయ్ నేపథ్యంలో ట్రాఫిక్‌ను చాలా చోట్ల నిలిపివేశారు. ఏమనుకోవద్దు' అంటూ ఆయనను ముందుకు కదలనీయలేదు

దీంతో, మాక్రాన్ రోడ్డుపై నిలబడి నేరుగా డోనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 'మీకు కనబడకపోతే నేను రోడ్డు దాటుతా..ఇక్కడ నేను నిలబడిపోయా.. మీ కోసం ట్రాఫిక్ మొత్తాన్ని నిలిపివే శారు' అని ఫోన్‌లో ఆయన అనడం రికార్డయ్యింది. అయితే,అమెరికా అధ్యక్షుడు ఐక్యరాజ్య సమితికి వెళ్లేటప్పుడు ఆయన ప్రయాణించే మార్గంలో చుట్టుపక్కల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని సంబంధిత వర్గాలు తెలిపాయి. పలు చోట్ల ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడ నిలిపివేస్తామని తెలిపాయి. ఇక ఫ్రాన్స్ అధ్యక్షుడితో సెల్ఫీలు దిగేందుకు పలువురు ఆసక్తి చూపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తు తం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

ఐక్యరాజ్య సమితి 80వ సాధారణ సమావేశాల్లో పాల్గొనేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాషింగ్టన్ డీసీ నుంచి సోమవారం న్యూయార్క్‌కు చేరుకున్నారు. మంగళవారం ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించిన ఆయన ఏడు యుద్ధాలను ఆపానంటూ మరోసారి చెప్పుకున్నారు. ఈ ఉదంతం మరోసారి నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.

## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపా ట్రంప్

**న్యూయార్క్:మేకార్తి దినపత్రిక**



భారత్-పాక్ మధ్య యుద్ధం తానే ఆపానంటూ పదేపదే చెబుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనను భారత్ ఆనేక సార్లు ఖండించినా ఆయన తీరు మాత్రం మారడం లేదు. ప్రెస్‌మీట్ అయినా, సామాజిక మాధ్యమమైనా, వేదిక ఏదైనా అదే తీరు. మంగళవారం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం లోనూ ఇవే వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి ప్రకటించుకున్నారు. కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపానని చెప్పారు.

ఇజ్రాయెల్-ఇరాన్, ఇండియా-పాకిస్థాన్, రువాండా-డిమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయ్‌లాండ్-కంబోడియా, అర్మేనియా-అజర్‌బైజాన్, ఈజిప్ట్-ఇథియోపియా, సెర్బియా-కొసావో యుద్ధాలను నేనే ఆపాను' అని ట్రంప్ 80వ యూఎన్‌జీఏ సెషన్‌లో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఏ ఒక్క అధ్యక్షుడు కానీ, నేత కానీ ఇంతకుముందు ఇంత పని చేయలేదు.. అని చెప్పుకున్నారు. ఈ యుద్ధాలకు ముగింపు లేదని కొందరు అన్నారు. కొన్ని యుద్ధాలు 31 ఏళ్లుగా సాగుతున్నాయి. ఒక యుద్ధం 36 ఏళ్లుగా సాగుతోంది. నేను 7 యుద్ధాలు ఆపాను. ఈ యుద్ధాల్లో లెక్కకు మించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఏ అధ్యక్షుడూ ఇంతలా చేసింది లేదు.. అని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధాలను ఆపడంలో ఐక్యరాజ్య సమితి ఘోరంగా విఫలమైందని కూడా ట్రంప్ విమర్శించారు. యుద్ధాలను పరిష్కరించేందుకు కనీసం సహకరించే ప్రయత్నం కూడా చేయలేదని తప్పుపట్టారు. ఉత్తుత్తి మాటలు యుద్ధాలను పరిష్కరించ లేవన్నారు.

మేకార్తి దినపత్రిక
24- 09 - 2025బుధవారం

## జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో
# 14కిలోల 945 గ్రాముల గంజాయి దహనం



మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 45 కేసుల్లో నిందితుల నుండి స్వాధీనంచేసుకున్న ప్రభుత్వ నిషేధిత 14.945 -కిలోల గంజాయిని %చీణూూ% చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ.మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన గంజాయిని దహనం చేయడం జరిగిందని,జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్ధవంతంగా నిరోధిస్తున్నారని,గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో ప్రజల్లో,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అక్రమ గంజాయి రవాణాపై నిరంతరం నిఘా ఉంచుతూ నార్కోటిక్ జాగిలలతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐ నాగేశ్వరరావు, ఆర్.ఎస్.ఐ రాజు సిబ్బంది ఉన్నారు

# మహిళలకు నెలకు రూ.2,500 ఎప్పుడంటే?




మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే?

తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే 'మహాలక్ష్మి పథకం' ప్రారంభం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సర్పంచ్ ఎన్నికలకు ముందే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పథకంలో భాగంగా.. 18 ఏళ్లు నిండిన, 55 ఏళ్ల లోపు, పింఛను పొందని తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు ఏటా రూ.30,000 అందుతాయి. రాష్ట్రంలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ముందే ఈ పథకాన్ని అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని చూస్తున్నట్లు సమాచారం.

# గ్రామపంచాయతీ సిబ్బందికి ఆర్థిక సాయం



మేకార్తీదినపత్రిక సెప్టెంబర్ 23
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి గత మూడు నెలల నుండి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్ని తెలుసుకుని గ్రామ మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి అక్క బావ అయినా డాక్టర్ పెడుతల ప్రతాప్ బాలమణి రెడ్డి ఎన్ఆర్ఐ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి అమెరికా నుండి 9 మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్కొక్కరికి 5000/- రూపాయల చొప్పున బతుకమ్మ దసరా పండుగ ఖర్చులకి పంపడం జరిగింది. వారికి గ్రామ ప్రజలు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ నేత భరత్ గౌడ్ ఓదార్యం
## జీపి సిబ్బందికి బట్టలు అందజేత



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

బతుకమ్మ , దసరా పండుగ సందర్భంగా సారంపల్లి గ్రామపంచాయతి సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేసిన కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ తన స్వంత ఖర్చులతో గ్రామపంచాయతి ఏడుగురికి చీరలు , దుస్తులు పంపిణీ భరత్ గౌడ్ భరత్ గౌడ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన జీపీ సిబ్బంది

.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి. సమీర్ ,మాజీ ఉపసర్పంచ్ గుండి పరశురాములు, ఎండి . హనీఫ్,మునిగేలా అంజయ్య, గుగ్గిళ్ళ నర్సయ్య, గుండి అంజయ్య, వంగపెల్లి రమేష్, కోల వినేష్ ,గుగ్గిళ్ళ అభిషేక్, గుగ్గిళ్ళ శరత్, బోనుగానిరంజిత్ . పాల్గొన్నారు

# నారాయణపురం గ్రామంలోఉచిత వైద్య శిబిరం







మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 23
బచ్చన్నపేట ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ పి.డేవిడ్ గిఫ్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సర్వ్ నౌ ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వారు ఈ వైద్యం కొరకు హైదరాబాదు నుండి నారాయణపురం గ్రామంలోనికి వచ్చి ఉచితంగా 100 నుండి 150 మందికి బీపీ షుగర్ టెస్టులు మరియు మందులు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించి ఉచితమైన వైద్యాన్ని వినియోగించుకోవడము జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత సాలిడారిటీ మూమెంట్ రాష్ట్ర మెంబర్, జంగా శ్రీకాంత్, సుప్రతీము, తరుణ్ రామ్ డైరెక్టర్, సుశాంత్ క్షత్రియ, దేవ సాయం, ఆశీర్వాదం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకి మరింత చేరువగా మెసేజ్ యువర్ ఎస్పీ



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నెంబర్ 6303922572

నేరుగా ఫిర్యాదు చేయలేనివారు , దూరప్రాంతాల్లో ఉన్న వారు పిర్యాదు చేయడానికి అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్ 6303922572, మరియు డయల్ 100 సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. వాట్సప్ మెసేజ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్న జిల్లా ఎస్పీశాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 6303922572 మరియు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ని ప్రజలు సద్వినియోగం చేసుకోని ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు. మెసేజ్ యువర్ ఎస్పీ,డయల్ 100 ద్వారా జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా,ఎలాంటి సమచారాన్ని అయిన క్షణాల్లో పోలీసు అధికారులకు చేరవేయవచ్చని అన్నారు. ప్రధానంగా ఫిర్యాదులు,నేరాలు,ఉమెన్ హారస్మెంట్స్, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సంఘటనలు,అక్రమ రవాణా, మొదలైన సమాచారం మెసేజ్ రూపంలో అందిస్తే వెంటనే స్పందించి ఆ పరిధిలోని డీఎస్పీ లు ఇన్స్పెక్టర్లు ,ఎస్సైల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమాచారం చేరవేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.లిఎల్లవేళలా వాట్సాప్ సేవలు అందుబాటులో ఉండేవిధంగా ఈ నెంబర్స్ తన పర్యవేక్షణలోనే ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన విప్ ఆది శ్రీనివాస్



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది.

# మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 23
వేలేరు ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గంలోని వేలేరు మండల మాజీ జెడ్పిటిసి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోదరిమణి కేఎఐశే చాడ సరిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగ్రామైన మల్లికుదుర్ల లోని వారి నివాసానికి చేరుకొని సరిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చి అండగా ఉంట అని చెప్పిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri-ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,. RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com